# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 10 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, మంగళవారం.02 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4















# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 10 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, మంగళవారం.02 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4



**రిపోర్టర్లు కావలెను**

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875

**నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి**


# సిరా చుక్క రాజులను గద్దెదించే దృఢ దర్పం : చుంచు కుమార్

**ప్రశ్నించడం మరిచిన మేధావులు !**
**ప్రశ్నార్థకంగా మారిన ప్రజల జీవితాలు !**
**మౌనంతో నిండిన సిరాచుక్క అక్షరాలు !**
**మానసిక వేదనకు గురవుతున్న జర్నలిస్టులు !**
**బజ్జూర్ల శ్రీనివాస్**



హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ డిసెంబర్ 1:

శ్రీశ్రీ గళం గర్జిస్తుంది:
"నిర్భయంగా నిలబడేవాడికి ం
దుర్మార్గం దారిచూపదు%ో%"
వేమన మనసు ఆవేదనగా పలుకుతుంది:
"ధనమునకై నీతిని విడువ ఓ మనసా?
విడిచిన నీతి ం నిన్ను విడిచిపెడదురా."
ఈ రెండు పలుకులు
నేటి భారత ప్రజాస్వామ్యానికి
అత్యవసరమైన ఆమ్లజని
అంటే శ్వాసే!
ఒకప్పుడు 'భారతీయుడిని' అన్న మాట గర్వం
ఇప్పుడేమో
ప్రతి దారి, ప్రతి దిక్కు, ప్రతి మూలలో:
అవినీతి
అక్రమాలు
భినామీ దందాలు
అధికారి అహంకారం
నాయకుల దుర్వినియోగం
అన్నీ 'సర్వసాధారణం'గా మారిపోయాయి.
ప్రజల సేవ కోసం వేతనం తీసుకునే వారు
ప్రజలకే లంచం అడిగే స్థితి%ో
ఇదే పాడిపాలన పరాకాష్ట.
ప్రజల రక్షణ కోసం ఎన్నుకున్న నాయకులు
ప్రజలనే:
అప్పుల బానిసలుగా
బాధల యంత్రాలుగా
బాధ్యతల రోబోలుగా
మార్చేస్తే
ఈ రాజ్యం ఏ పునాది మీద నిలుస్తుంది?
విద్య – వైద్యం: ప్రజల రక్తసిరి కవాటాలు
ఒక సాధారణ కుటుంబం చేసే మొత్తం ఖర్చుల్లో
90% వరకు
విద్య, వైద్యంపైనే.
ఆ రెండింటిలో:
అవినీతి
చీకటి
నిర్లక్ష్యం
దేశ భవిష్యత్తును పీడించే
సమాజ క్యాన్సర్.
వేమన మాటలు ఇక్కడే వెలుగవుతాయి:
"విద్యలేని దేశమంటే
వెలుగులేని నీడ."
అంటే
విద్యను దోచినవాళ్లు
దేశ వెలుగును దోచిన గుడ్డదొంగలు.
ఎన్నికలలో దేవుళ్లు
అధికారంలో దయ్యాలు
ఎన్నికల సమయంలో:
ప్రజల కాళ్లకు పడేవాళ్లు
పేదల గడప వద్ద నమస్కారాలు పెట్టేవాళ్లు
అధికారంలోకి వచ్చిన వెంటనే:
"ఎవరండి మీరు?"
"బడ్జెట్ లేదు, తర్వాత రండి"
"అప్లికేషన్ పెట్టండి చూస్తాము"
అని మానవులను అవమానించేవారు
నాయకులు కాదు,
నాయకత్వాన్ని అవమానించిన నీచులు.
ఓటుతో గెలిచిన వారు
ఓటర్ని దూరం చేస్తే
అది ప్రజాస్వామ్యం కాదు,
ప్రజల చెమటతో నిర్మించిన రాజ్యాన్ని
భినామీల దుకాణంలో అమ్మిన ద్రోహం.
జర్నలిజం ం ప్రజల తుది ఆశ్రయం
కాని ఆ ఆశలోనూ విషం కలుపుతున్న కొందరు.
నాయకుల వద్ద న్యాయం జరగకపోతే
అధికారుల వద్ద న్యాయం జరగకపోతే
ప్రజల చివరి బలం ం జర్నలిజం.
కాని నేడు:
చెల్లింపుల కోసం విలువలు అమ్ముకున్న రిపోర్టర్లు
అధికారుల పాదాలు పట్టే మిథ్యాచారులు
నాయకుల బూట్లు తోమే వార్తా వ్యాపారులు
ప్రజల బాధను పెంచుకుంటూ అమ్ముకునే మాఫియా
జర్నలిజం పేరుతో
రాష్ట్రాన్ని మోసం చేస్తున్నారు.
శ్రీశ్రీ దీనిని ఒక్క వాక్యంలోనే గద్దె దించాడు:
"కలం తోకదువ్వే కిరాతకులు
దేశమును దోచుకుపోతారు."
సత్యం రాస్తే దాడులు
ప్రశ్నిస్తే కేసులు
అవినీతి బయటపెడితే బెదిరింపులులిలి
ఇదే నేటి నిజాయితీ విలేకరుల ప్రయాణం.
అందుకే నేను చెప్పింది ఒక్క మాట:
"సిరా చుక్కం రాజులను అహంకారం నుండి గద్దె దించే అక్షర శక్తి!"
బజ్జూర్ల శ్రీనివాస్ సిరా చుక్కే
సింహాసనాలను కంపింపజేసిన శక్తి
అహంకార రాజులను మట్టికరిపించిన దీప్తి
అక్షరం నిలబెట్టిన శూరత్వం
కలం కదిలితే
గద్దెలు గాలిలో కలిసిపోతాయి.
నిజం గర్జిస్తే
నాటక పాలనలు నేలమట్టమవుతాయి.
"సిరా చుక్క తడితే
సింహాసనాలు వణికే చరిత్ర!
కలం రేపితే
అహంకార రాజ్యాలు భూస్థాపితం!"లిలి
"సిరా చుక్క గీసిన గీతే
రాజ్యాల గర్వగిరులను కూల్చిన వీర గర్జన!"
ఎన్ని అడ్డంకులు వచ్చినా
ఎన్ని బెదిరింపులు వచ్చినా
ఎన్ని దుష్టబలాలు తొక్కినా
కలం మసకబారదు
కలం మోకరించదు
కలం కూలదు
కలం భయపడదు
కలం అడ్డుపడితే
కలం కాదు,
అడ్డుపడినవాళ్లే కూలిపోతారు!
ఓటరా – నీ చేతిలోనే దేశ భవిష్యత్తు
వేమన హెచ్చరిక:
"ఓటు అమ్మిన వాడే
దేశమను అమ్మిన వాడు."
బజ్జూర్ల శ్రీనివాస్ మాటల్లో మరింత స్పష్టంగా:
"కన్నతల్లిని రోడ్డు మీద పడనివ్వని నీవు
నీ ఓటును అంగట్లో ఎందుకు అమ్ముకుంటావు?"
నోటికి ఓటు ఇచ్చిన ఐదు సంవత్సరాలు
నీ గుండె నీకే చెబుతుంది
"నువ్వు నన్ను మోసం చేశావు."
ఓటు అమ్ముకుంటే
నీ భవిష్యత్తు అమ్ముకున్నావు
నీ పిల్లల భవిష్యత్తు పణంగా పెట్టావు
నీ స్వాభిమానాన్ని విక్రయించావు
కాని
నిజాయితీకి వేసిన ఓటు
జర్నలిజాన్ని కాపాడుతుంది
ప్రజాస్వామ్యాన్ని నిలబెడుతుంది
నీ ఊరు, నీ ఇంటి భవిష్యత్తుకు కవచంగా నిలుస్తుంది.
జర్నలిజం బతికి ఉంది%ో!
కాని ఓటరు బతికే వరకు మాత్రమే.
నిజాయితీకి ఓటు వేయండి.
నీతికి నిలబడండి.
దొంగనాయకులను తిరస్కరించండి.
అవినీతిపై గళం ఎత్తే జర్నలిస్టులను రక్షించండి.
ఇదే మీ బాధ్యత.ఇదే మీ ధైర్యం. ఇదే మీ భవిష్యత్తు.

# నేటి నుండి తెలంగాణలో ప్రజా పాలన ఉత్సవాలు!

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 1

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 9 నాటికి రెండేళ్లు పూర్తి కావస్తున్న సందర్భం గా ప్రజాపాలన ఉత్సవాలు నిర్వహిస్తున్నామని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తెలిపారు.ఆదివారం సాయంత్రం సచివాలయంలో సీఎం, మంత్రులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి,మాట్లాడుతూ.. అద్భుత పాలసీని జాతికి అంకితం చేస్తున్నట్టు చెప్పారు. బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకునేం దుకు విజన్ డాక్యుమెంట్ తయారు చేసినట్టు పేర్కొన్నారు.డిసెంబరు 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆదాయం పెంచుతా మని..పేదలకు పంచుతా మని వివరించారు. తెలంగా ణకు రెండో మణిహారం రెడీ చేసుకుంటున్నామని.. రాష్ట్రానికి నాలుగు కొత్త ఎయిర్ పోర్టులు రాబోతున్నాయని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. అభివృద్ధి చెందిన తెలంగాణను అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్ కోసం పారదర్శక పాలసీలు తెస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ల గురించి వివరించారు. విజన్ డాక్యుమెంట్‌లో రెండు ప్రధాన అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు.ప్రజలకు మరింత చేరువ య్యే పాలన, పారదర్శకత, వేగవంతమైన అభివృద్ధి.. ఇవే మా ప్రభుత్వ లక్ష్యాలని చెప్పారు. ప్రజా పాలన ఉత్సవాల ద్వారా గత రెండేళ్లలో చేసిన పనులను ప్రజల ముందుంచుతూనే, 2047 నాటికి తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దే విజన్‌ను పంచుకుంటామని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రజలందరూ ఈ ఉత్సవా ల్లో భాగం కావాలని ప్రభుత్వం ఆహ్వానిస్తోందని తెలిపారు.

ప్రజా పాలన ఉత్సవాల ప్రధాన షెడ్యూల్ వివరాలు!

డిసెంబర్ 1న మక్తల్‌లో ఉత్సవాలు ప్రారంభం మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు...

డిసెంబర్ 1 నుంచి 9 వరకు: ప్రతిరోజూ ఒక ఉమ్మడి జిల్లాలో కార్యక్రమం. సీఎం రేవంత్ రెడ్డితో పాటు సంబంధిత ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు.

డిసెంబర్ 6 హైదరాబాద్ లోని యూనివర్సిటీలో ఉత్సవాలు – సీఎం రేవంత్ రెడ్డి హాజరు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

డిసెంబర్ 8 / 9: ఫ్యూచర్ సిటీలో భారీ కార్యక్రమాలు




8వ తేదీ: గడిచిన రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరణ. తదితర అంశాలు ఉంటాయని పేర్కొన్నారు.







# కుటుంబ విలువలకు కొత్త అర్ధం చెప్పిన విహార యాత్ర

అందరికి ఆదర్శంగా నిలిచిన మెరుగు వారి కుటుంబం

నాలుగు తరాలు ఒకే వేదికపై

పాత జ్ఞాపకాలను మళ్లీ జీవితం చేసిన ఎమోషనల్ ట్రిప్



నివాస్ న్యూస్ ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా గూడూరు ప్రపంచం వేగంగా పరిగెడుతోంది జీవితం కోసం మనుషులు పరిగెడుతున్నారు కానీ ఆ పరిగెత్తులో బంధాలు, అనుబంధాలు, కుటుంబ విలువలు కోల్పోతున్న ఈ కాలంలో ప్రేమతో ఉన్న కుటుంబం కన్నా గొప్ప సంపద ఏదీ లేదు అని సాక్షాత్తా నిరూపించారు మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రానికి చెందిన గౌడ సమాజానికి చెందిన మెరుగు వారి కుటుంబ సభ్యులు కేవలం కుటుంబం కాదు

బంధాల తోట – అనుబంధాల ఆధ్యాత్మిక ఆలయంలా

ఒక ఫ్రేమ్ లో నాలుగు తరాలు బాపమ్మ నుండి మునిబాపమ్మ వరకు అందరూ ఒకరి చేతిని మరొకరు పట్టుకుని సంతోషాల సముద్రంలో విహరించి

అందరూ కలిసి విహార యాత్రకు వెళ్లి ప్రయాణం మొత్తం నవ్వులతో నిండిపోగా ఆటపాటలతో ఊరటగా ఒకరి బాధలను ఒకరు విన్నారు, ఒకరి కన్నీళ్లను మరొకరు తుడిచారు, కుటుంబం అంటే కేవలం రక్త సంబంధం కాదు



హృదయ సంబంధం అని నిరూపించారు.

సెల్‌ఫోన్లు పక్కన పెట్టి స్మార్ట్‌ఫోన్ల కెమెరా కాకుండా

మనసుల కెమెరాలో జ్ఞాపకాలు బంధించిన

ఇలాంటి క్షణాలు ఇప్పుడు దొరకడం అరుదు. చాలా మంది పండగలలో కూడా కలవలేని రోజుల్లో

మెరుగు వారి కుటుంబం ఒక సాధారణ రోజునే పండుగగా మార్చుకుంది.స్థానాలు పెరిగినంతగా మనుషుల మధ్య దూరం పెరగకూడదు డబ్బు ఎప్పుడైనా సంపాదించొచ్చు కానీ మనుషుల ప్రేమను కాదు కుటుంబం కలిస్తే జీవితమే ఒక పండుగ అంటూ

ప్రయాణం ముగియబోతున్న వేళ ఇళ్లకు బయలుదేరే సమయంలో మళ్లీ పాత రోజులే కళ్లముందు పడ్డాయి

కనుల మూలల్లో నీళ్లు మెరుస్తూ,ప్రతి ఒక్కరి హృదయానికి హత్తుకునే దృశ్యం కనిపించింది చిన్నప్పుడు బంధువుల ఇళ్ల నుండి తిరిగి వస్తున్నప్పుడు ఎలా కన్నీళ్లను దాచుకుని చేతులు ఊపుకునేవారో అదే దృశ్యం మళ్లీ పునరావృతమైంది.

ఆ ప్రేమ ఆ దగ్గరితనం – ఆ విడిపోవడం లోని బాధ

అన్నీ కలసి అద్భుతమైన హృదయానుభూతిని పంచాయి.ఇకపై ఇలా కలుసుకోవడం పండగ కాదుఅలవాటు కావాలి అని ఒకరి చేతిని ఒకరు బిగించి పట్టుకుంటూ ప్రమాణం చేసుకున్నారు.బంధాలను బతికించిన మెరుగు వారి ఫ్యామిలీ నిజంగా ప్రపంచానికి స్ఫూర్తి అంటూ కుటుంబం ఉంటేనే మనిషి పూర్తి

బంధాలు బతికుంటే సమాజం బతుకుతుంది అని చూసిన వారు వారి కుటుంబ సభ్యులకు అభినందినిచారు.

# సంప్రదాయిని.. సుద్దపూస అనుకుంటే పొరపాటే..

నెల్లూరునే గజగజ వణికించేసిందిగా..! పద్దతికి చీర కట్టినట్టుగా ఉందనుకుంటే పప్పులో కాలేసినట్టే...

గంజాయి డాన్...ఈ లేడి.. పోలీసులు విచారణ విస్తూపోయే నిజాలు!

నెల్లూరు జిల్లాలో ఇటీవల శాంతిభద్రతలు పూర్తిగా గాడి తప్పాయా..!

అన్నట్లు ఉంది తాజా పరిస్థితి.

తప్పు చేసిన వారిని పట్టుకునేందుకు వెళ్లిన పోలీసులపై దాడికి దిగుతున్న సందర్భాలు ఇటీవల చాలానే జరిగాయి.

గతంలో విజయవాడ నుంచి గంజాయి దందా చేపడుతున్న ముఠాను పోలీసులు వెంబండించగా..

నెల్లూరులో పోలీసులపై దాడికి పాల్పడ్డారు.

ఆ సందర్భంలో పోలీసులు కాల్పులు జరిపి ప్రాణాలు కాపాడుకోవాల్సి వచ్చింది.

నివాస్ న్యూస్ ప్రతినిధి



**నెల్లూరులో మరో లేడీ డాన్..** ఇటీవలే రౌడీ షీటర్ శ్రీకాంత్, అతని ప్రియురాలు నిడిగుంట అరుణ వ్యవహారం బయటపడింది. పెరోల్ మీద బయటకు వచ్చి వారిద్దరూ చేసిన సెటిల్మెంట్ల వ్యవహారం వెలుగు చూడగా.. లేడీ డాన్ అరుణ తాజాగా ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేసింది. ఆ హంతకులను పట్టుకునేందుకు వెళ్ళిన పోలీసులకు కూడా ఇలాంటి అనుభవమే ఎదురైంది. నెల్లూరు రూరల్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో కె. పెంచలయ్య(38), దుర్గా దంపతులు నివాసం ఉ ంటున్నారు. వీరికి ఇద్దరు బిడ్డలు. ఎలక్ట్రిషియన్ పనులు చేసుకుంటూ జీవనం సాగించే పెంచలయ్య.. కొన్నేళ్ల కిందట బోడిగాడితోట నుంచి హౌసింగ్ బోర్డు కాలనీకి మారారు. సమాజ స్పృహతో పాటు వామపక్ష భావజాలం ఉండే ఈయన.. సీపీఎంలో నాయకుడిగా, ఆర్డీటీ కాలనీ ముత్యాలమ్మ గ్రామాభివద్ధి కమిటీ సభ్యుడిగా ఉన్నారు. కాలనీలో కొందరు యువకులు గంజాయి తాగడం.. విచ్చలవిడిగా విక్రయాలు జరగడం గమనించి అడ్డుకున్నారు. సదరు విక్రయాలు ఓ మహిళ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని తెలిసి.. పోలీసులకు సైతం సమాచారం అందించేవారు. దీంతో ఆయనపై కక్ష పెంచుకున్న గంజాయి బ్యాచ్.. ఎలాగైనా అంతమొందించాలని నిర్ణయించుకున్నారు. శుక్రవారం సాయంత్రం పిల్లలతో స్కూటీపై ఇంటికి వెళు తుండగా.. హౌసింగ్ బోర్డు ఆర్చి వద్ద తొమ్మిది మంది గుర్తు తెలియని యువకులు పెంచలయ్యను అడ్డుకున్నారు. మాకే అడ్డు వస్తావా అంటూ ఒక్కసారిగా వారంతా కత్తులతో దాడికి పాల్పడ్డారు. బాధితుడు ప్రాణ భీతితో పారిపోతుండగా.. వెంటాడి పొడిచి మరీ పరారయ్యారు. తీవ్ర గాయాలైన పెంచలయ్యను స్థానికులు ఆసుపత్రికి తీసుకువెళ్లగా.. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు..

నేపథ్యంలో కోవూరు షుగర్ ఫ్యాక్టరీ వద్ద నిందితులు ఉన్నారని సమాచారం తెలుసుకున్న పోలీసులు అరెస్ట్ చేసేందుకు వెళ్లగా పోలీసులుపై కత్తి తో దాడికి యత్నించారు. ఈ ఘటనలో ఆదినారాయణ అనే కానిస్టేబుల్‌కు గాయాలయ్యాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు నిందితులపై కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో జేమ్స్ అనే నిందితుడి మోకాలికి గాయాలయ్యాయి. మరో 9 మంది నిందితులు పరారయ్యారు. పోలీసులు వాళ్ల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. నిందితుడు జేమ్స్, కానిస్టేబుల్ ఆదినారాయణకు నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. గత రెండు మూడు నెలల నుంచి ప్రశాంతంగా ఉన్న నెల్లూరులో మళ్లీ గంజాయి, రౌడీయిజం పడగ విప్పడంతో ప్రజల్లో భయాందోళన మొదలైంది. పెంచలయ్య హత్యలో కల్లూరుపల్లి ఆర్.డీ.టీ కాలనీకి చెందిన అరవ కామాక్షి హత్య చేయించినట్లు దాదాపు నిర్ధారణ అయినట్లు సమాచారం. దొంగతనాలకు పాల్పడే వ్యక్తులతో అసాంఘీక కార్యక్రమాలు చేయించడం, నేర చరిత్ర కలిగిన వ్యక్తులను ప్రొత్సహించినట్లు పోలీసులు విచారణలో గుర్తించినట్లు తెలుస్తోంది. ఇలాంటి పద్దతులు మంచిది కాదు అని మందలించినందున పెంచలయ్యను హత్య చేయించినట్లు పోలీసు విచారణలో తేలింది. స్థానిక బోడిగాని తోట వద్ద నివాసం ఉంటూ తన భర్త లారీ డ్రైవర్‌గా చుట్టుపక్కల వారికి చెబుతూ గంజాయి దందా కొనసాగించేదని తెలుస్తోంది. నిరుద్యోగులుగా ఉన్న యువతతో ఈ దందా చేయిస్తున్నట్లు తేలింది.

# నూతన ఎ డి గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.శంభు ప్రసాద్ ను శుభాకాంక్షలు తెలిపిన పిఆర్టియు టి ఎస్ జిల్లా కమిటి



నివాస్ న్యూస్ కొత్తగూడెం

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నూతన ఎ డి గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.శంభు ప్రసాద్ ను పిఆర్టియు.టి ఎస్ జిల్లా అధ్యక్షుడు పూనెం నరసయ్య,ప్రధాన కార్యదర్శి చింతపల్లి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి రమేష్, మరో కార్యదర్శి శ్రీనివాస్‌తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొని నూతన ఎడీ కు అభినందనలు తెలియజేశారు. అధికారులు,సంఘ ప్రతినిధులు పరస్పరం పరిచయం చేసుకుని, భవిష్యత్తులో విద్యా రంగ అభ్యున్నతికి సమన్వయంతో పనిచేయాలన్న సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

# ఐటిడిఎ గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ ఉద్యోగుల విహార యాత్ర



నివాస్ న్యూస్ భద్రాచలం

భద్రాచలం ఐటిడిఎ గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ ఉద్యోగులు గుబ్బల మంగమ్మ దేవాలయం సందర్శన. భద్రాచలం గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఉద్యోగులు భక్తి భావంతో గుబ్బల మంగమ్మ దేవతను దర్శించుకుని తమ మొక్కులను చెల్లించారు. దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాంతీయ ఆచార సంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించుకున్నారు.ఈ సందర్భానికి హాజరైన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధికారి మధుకర్ మాట్లాడుతూ.. విధుల్లో నిబద్ధతతో పనిచేయడం ఎంత ముఖ్యమొ.. మానసిక ప్రశాంతత,కుటుంబంతో గడిపే సంతోషభరితమైన క్షణాలు కూడా అంతే ముఖ్యమని తెలిపారు. పనితో పాటు జీవితంలో ఆనందం, ఆత్మీయత,ఆత్మవిశ్వాసం పెరగడానికి ఇలాంటి సందర్భాలు ఎంతో దోహదపడతాయని ఉద్యోగులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో డి ఈ లు రాజు, బాపనయ్య,హరీష్,ఏ ఈ లు సుబ్బరాజు,ప్రసాద్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొని దేవత ఆశీస్సులు పొందారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి లోకేష్ 76వ రోజు ప్రజాదర్బార్

ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి

సమస్యలు పరిష్కరించి అండగా ఉంటామని భరోసా

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

డిసెంబర్ 1మంగళగిరి గుంటూరు జిల్లా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 76వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినతులు స్వీకరించారు.

వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టండి

దేవాదాయ శాఖ కింద రాష్ట్రవ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో ఖాళీగా ఉన్న నాదస్వరం, డోలు, శృతి, తాళం వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అఖిల భారత నాయిబ్రాహ్మణ హక్కుల పరిరక్షణ సేవ, సంక్షేమ, జాతి ప్రక్షాళన సమితి ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. వివిధ దేవాలయాల్లో సంప్రదాయ నిత్య కైంకర్య సేవలు, పూజల కోసం.. నాదస్వరం, డోలు, శృతి, తాళం నేర్చుకుని, వివిధ



కోర్సుల్లో ఉత్తీర్ణులై, డిప్లమో అర్హత కలిగిన పూర్వ విద్యార్థులకు ఆయా పోస్టుల్లో అవకాశం కల్పించడంతో పాటు వయస్సు సడలింపు ఇవ్వాలని కోరారు. గత 70 ఏళ్లుగా బంజరు భూముల్లో నివాసం ఉంటున్న తమకు ఇంటి పట్టాలు మంజూరు చేసి అండగా నిలవాలని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేటకు చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అన్నమయ్య జిల్లా ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన కోటావూరులో 60 కుటుంబాలు భూములు, ఇళ్లు కోల్పోయాయని.. బాధితుల సమస్యలు పరిష్కరించడంతో పాటు త్వరతగతిన నష్టపరిహార నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని ముంపు గ్రామ రైతులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. గత టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో వైసీపీ పాలనలో తనపైన, తన కుటుంబంపైన 42 అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం గోవిందపల్లికి చెందిన మహాదేవి జయశంకర్ మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

# మహేష్‌రెడ్డి అవినీతిపై సిబిఐ, ఈడితో విచారణ చేయిస్తాం

పల్నాడు జిల్లా : పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని తాను అరెస్టు చేయించలేదని, ఇవిఎం పగలగొట్టడంతో ఎన్నికల కమిషన్ అరెస్టు చేయించిందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. అయితే వైసిపి జిల్లా అధ్యక్షునిగా ఉన్నందున నరసరావుపేట నియోజకవర్గంలో టిక్కెట్ కోసం ఆయన్ను కాసు మహేష్‌రెడ్డి వెనకేసుకొస్తున్నారని ఎద్దేవ చేశారు. నరసరావుపేటలోని టిడిపి జిల్లా కార్యాలయంలో సోమవారం ఆయన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. మాచర్ల నియోజకవర్గంలో కాంగ్రెస్, వైసిపి అధికారంలో ఉన్న గత 20 ఏళ్లలో జరగని అభివృద్ధి ఈ 20 నెలల్లో జరిగిందని, దీనిపై తాను బహిరంగ చర్చకు సిద్ధమని అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల చదువు కోసం రూపాయిన్నరకు నరసరావుపేట నడిబొడ్డున 23 ఎకరాలను ఎస్ఆర్‌బిఆర్ కళాశాలకు 1972లో ప్రభుత్వం కేటాయిస్తే ఆ భూముల్లో కొంత భాగాన్ని కాసు మహేష్‌రెడ్డి ఆక్రమించారని, గురజాలలో మైనింగ్, అక్రమ వసూళ్లతో పోగేసుకున్న డబ్బుతో ఫంక్షన్ హాల్, షాపింగ్ మాల్ నిర్మించారని ఆరోపించారు. కాసు కన్వెన్షన్, మెమోరియల్ ట్రస్ట్ పేరుతో సామాజిక దోపిడి, అవినీతిపై సిబిఐ, ఈడి విచారణ వేస్తామన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి.

అభివృద్ధి చేసి చూపిస్తాం



నివాస్ న్యూస్ టేకులపల్లి

స్థానిక మండలంలోని కొత్తతండా గ్రామ పంచాయితీ లో బీజేపీ పార్టీ మండల కన్వీనర్ భూక్యా రవి రాథోడ్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశనికి ముఖ్య అతిధిగా మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు తేజావత్ శంబు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ భూక్యా రవి రాథోడ్ మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను,నెరవేర్చిన హామీలపై ప్రజలకు వివరిస్తూ.. అత్యధిక స్థానలను గెలుచుకునే విధంగా ప్రజలు చైతన్యంతో పని చేయాలి...... బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి భూక్యా గీతా ను అత్యధిక ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకొని మన కొత్తతండా గ్రామ పంచాయితీ ని అభివృద్ధి చేసుకుందాం అని టేకులపల్లి మండల జడ్పీటీసీ ఎన్నికల కన్వీనర్ భూక్యా రవి రాథోడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కానుగుల జమాల్, ఉప అధ్యక్షులు ఈర్ల అప్పారావు, మండల ఉపాధ్యక్షులు బోడ నవీన్ నాయక్, మండల నాయకులు జర్పులా ప్రసాద్ నాయక్ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

# కొత్తపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపిక

అభినందించిన హెచ్ ఎం మరియు ఉపాధ్యాయులు

నివాస్ న్యూస్ దుమ్ముగూడెం సెయింట్ మేరీస్ పాఠశాల కొత్తగూడెంలో జరిగిన 53వ రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025 జిల్లా స్థాయిలో జరిగిన ప్రదర్శనలో రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి పీఎంశ్రీ కొత్తపల్లి విద్యార్థిని ఎంపిక అవడం జరిగిందని హెచ్ఎం వి.నరసింహారావు తెలిపారు. సోమవారం నాడు దుమ్ముగూడెం మండలం ఆశ్రమ ఉన్నత పాఠశాల కొత్తపల్లిలో రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అభినందించిన అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ నవంబర్ 25, 26, 27 తేదీలలో కొత్తగూడెంలో జరిగిన రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో కొత్తపల్లి విద్యార్థులు పాల్గొని, వాటర్ కన్జర్వేషన్ మరియు మేనేజ్మెంట్ విభాగంలో శ్రీరామ్ 9వ తరగతి విద్యార్థి ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపిక అవ్వడం జరిగిందని, అలాగే





సస్టైనబుల్ అగ్రికల్చర్ విభాగంలో యశ్వంత్ సాయి తొమ్మిదవ తరగతి విద్యార్థి ద్వితీయ బహుమతి పొందడం జరిగిందని అన్నారు. ఈ విద్యార్థులకు గైడ్ టీచర్లుగా నాగేశ్వరరావు ప్రతాప్ రామ్ దాస్, మరియు రజిత స్ఫూర్తినిస్తూ వారు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యేవిధంగా సూచనలు సలహాలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి హరికృష్ణ,చెన్నారావు, ప్రతాప్ సింగ్ మరియు ఉ పాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ లో ఇటీవల జర్నలిస్ట్ సుమన్ పై దాడి జరిగగా, ఆయన గాయాలతో మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రికి వెళ్ళి సంఘటన వివరాలను సుమన్ ను అడిగి తెలుసుకున్న టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్..





మహబూబాబాద్ లో ఇటీవల జర్నలిస్ట్ సుమన్ పై దాడి జరిగగా, ఆయన గాయాలతో మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రికి వెళ్ళి సంఘటన పూర్వపరాలను, దాడి జరగడం వెనుక వున్న వారి వివరాలను సుమన్ ను అడిగి తెలుసుకున్న టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్.. అధైర్య పడవద్దని, జర్నలిస్ట్ లు, టియుడబ్ల్యూజే(ఐజేయు) యూనియన్ అండగా ఉంటుందని సుమన్ కు దైర్యం చెప్పిన జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్.. జర్నలిస్ట్ సుమన్ కు మంచి వైద్యం అందించాల్సిందిగా ఆసుపత్రి వైద్యబృందాన్ని కోరి, అనంతరం జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ను కలిసి సుమన్ పై జరిగిన దాడి విషయాన్ని వివరించి, చట్టపరంగా బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరిన సిహెచ్ శ్రీనివాస్.., సానుకూలంగా స్పందించిన ఎస్పీ డాక్టర్ శబరీష్.. ఈ..కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లా బాధ్యులు ముఖేష్, సుభాని, పెనుగొండ రామారావు, టిడబ్ల్యూజేఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...




## మాజీ ఎమ్మెల్యే కందాళ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికలు...



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

కూసుమంచి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన లోడిగ వెంకటరమణ,బజ్జూరి ఉపేందర్ రెడ్డి,రమణ రెడ్డి,నక్క గోపి,పమ్మి ఉపేంద్రచారి,ముస్కుల మాదవ్ రెడ్డి,ఇరండి నవీన్,బాణోత్ ప్రసాద్,కిరణ్,జాల శ్రీకాంత్ గారు మాజీ ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి గారి సమక్షంలో ఈరోజు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి గులాబి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## వరంగల్ మెడికవర్ హాస్పిటల్ లో ఠాగూర్ సినిమా వైద్యం.




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

చనిపోయిన వ్యక్తికి మూడు గంటలు చికిత్స అందించిన హాస్పిటల్ వైద్యులు చావు కబురు చల్లగా చెప్పిన డ్యూటీ లేడీ డాక్టర్. డాక్టర్ల వ్యక్తిగత బౌన్సర్ల తో పేషంట్ బంధువులపై దాడి. బాడీ కోసం 80000 రూపాయలు డిమాండ్ చేసిన హాస్పటల్ యాజమాన్యం హాస్పటల్ వద్ద పేషంట్ బంధువులు ఆందోళన గందరగోళం నేపథ్యంలో సంతకం పెట్టి బాడీని తీసుకువెళ్లండి అని చెప్పిన సిబ్బంది న్యాయం కావాలంటూ హాస్పటల్ ముందు బైఠాయించిన మృతుడి బంధువులు..

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలో భారీగా చేరికలు - తిన్మార్ మల్లన్న నేతృత్వంలో శక్తివంతమైన బీసీ రాజకీయ దళం




**నివాస్ న్యూస్ మేడ్చల్ ఉప్పల్, డిసెంబర్ 01:**

తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరికలు ఊపందుకున్నాయి. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు పనగట్ల చక్రపాణి గౌడ్ ఆధ్వర్యంలో, ఉప్పల్ మరియు మేడ్చల్ నియోజకవర్గాల నుండి బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పలు నాయకులు పార్టీ చీఫ్ తిన్మార్ మల్లన్న సమక్షంలో టి.ఆర్.పి పార్టీలో భారీగా చేరారు.కార్యక్రమానికి విచ్చేసిన కొత్తగా చేరిన నాయకులకు తిన్మార్ మల్లన్న పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలి. 2028లో బీసీల రాజ్యాధికారమే మా లక్ష్యం. ప్రజా సమస్యలపై నిబద్ధతతో పనిచేస్తూ పార్టీని గ్రామస్థాయికి విస్తరించాలి" అని పిలుపునిచ్చారు. ఈ చేరికలతో టి.ఆర్.పి బలం మరింత పెరిగిందని నాయకులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవ, నాయకులు బుయ్య వెంకటేష్, జీ. కృష్ణ కుమార్, అభిరామ్, కమలాకర్, శివ, మారుతి శ్రీనివాస్, సురేష్, బన్నాపురం నాగరాజు, సతీష్ కుమార్, లక్ష్మణ్, గణేష్, నర్సింగ్ రావు, సురేష్ బాబు, భరత్ తదితర ప్రముఖ నాయకులతో పాటు యువకులు పెద్ద సంఖ్యలో టి.ఆర్.పి పార్టీలో చేరారు.

## మక్తల్ లో ప్రజా పాలన. ప్రజా విజయోత్సవాలు బహిరంగ సభ విజయవంతం.

**ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. లో ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల బహిరంగ సభ.హాజరైన మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి.కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు

మంత్రి వాకిటి శ్రీహరి

కొన్ని దశాబ్దాలుగా మాటలకే మక్తల్ అభివృద్ధి పరిమితం అయింది

ప్రాజెక్టులు కట్టాలని ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలని ఎన్ని రాస్తారోకోలు చేసిన ఒక్క అడుగు ముందుకు పడలేదు

పక్కనే కృష్ణమ్మ పారుతున్న వ్యవసాయానికి నీళ్లు లేక విలవిలలాడే పరిస్థితి ఇక్కడ ఉండేది

మక్తల్ నుండి వేరే రాష్ట్రాలకు వలసపోయే పరిస్థితి ఇక్కడ ఉండేది

కానీ మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతానికి నీరందించాలంటే నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకంతో సాధ్యం అవుతుందని ఆలోచించి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు

అప్పుడు నేను ముఖ్యమంత్రి. దగ్గరికి వెళ్ళి మక్తల్ నుండి నది ప్రవహిస్తుంది కాబట్టి ఈ ప్రాజెక్ట్ పేరు మక్తల్ – నారాయణపేట – కొడంగల్ పేరు పెట్టాలనగానే ఒక్క నిమిషం ఆలోచించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మక్తల్ – నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకంగా పేరు మార్చారు

మక్తల్,నారాయణపేట,కొడంగల్ ప్రాంతాలకు 5వేల కోట్లతో లక్ష ఎకరాలకు నీళ్లు ఇచ్చిన దైవం,అపరభగీరథుడు, మరో సర్ అర్ధన్ కాటన్, మరో రాజశేఖర్ రెడ్డి మన రేవంత్ రెడ్డి

ఊహించని విధంగా ఇంత త్వరిగతిన ఈ ప్రాంత అభివృద్ధికి,ప్రాజెక్ట్ పూర్తి చేసి లక్ష ఎకరాలకు నీళ్ళు ఇచ్చేందుకు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను

అంతేకాకుండా దామోదర రాజనర్సింహ 50కోట్ల రూపాయలతో మక్తల్ నియోజకవర్గానికి హాస్పిటల్ మంజూరు వారికి కూడ ధన్యవాదములు

మక్తల్ నుండి నారాయణపేట వెళ్ళే మార్గంలో రోడ్ల పరిస్థితి అద్వానంగా ఉండేది...50ఏళ్లుగా ఎవరు ఈ రోడ్ గురించి ఆలోచించలేదు

కానీ నేను వెళ్ళి అడగగానే ఒక్క నిమిషం ఆలోచించకుండా మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 210కోట్లతో 4లైన్ల రోడ్ మంజూరు చేసినందుకు వారికి కూడ ధన్యవాదములు తెలియచేస్తున్నాను

పర్యాటక,దేవాలయల అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు జూపల్లి కృష్ణారావు కి కూడ ధన్యవాదములు తెలియచేస్తున్నాను

మక్తల్ ప్రజలు ఇచ్చిన ఈ అవకాశంతో మక్తల్ అభివృద్ధి కోసం భవిష్యత్తులో మరిన్ని నిధులు తీసుకుని వచ్చి మరింత అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా మక్తల్ ప్రజలకు హామీ ఇస్తున్నాను.

## మక్తల్ పట్టణంలో పడమటి ఆంజనేయస్వామిని దర్శించుకున్న సీఎం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పట్టణంలో పడమటి ఆంజనేయస్వామి ని సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆహ్వానం మేరకు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయ పండితులు సీఎంకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఆంజనేయస్వామి దర్శనానంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వేద ఆశీర్వచనం ఇచ్చారు. మక్తల్ పట్టణంలో రేపటినుండి వారం రోజులపాటు పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం అవుతున్నాయని మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యమంత్రికి వివరించారు ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి అనిరుద్ రెడ్డి, మెగా రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మరో సంచలనం.. సీనియర్ ఐఏఎస్ కుమార్తె ఆత్మహత్య. ఆంధ్రప్రదేశ్‌లో మరో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

సీనియర్ ఐఏఎస్ అధికారి చిన్న రాముడు కుమార్తె ఆత్మహత్యకు పాల్పడింది. కొన్ని నెలల క్రితం కర్నూలు జిల్లాకు చెందిన రాజేష్‌ను మాధురి కులాంతర వివాహం చేసుకుంది. ఈ క్రమంలోనే అత్తింటి వారి వేధింపులు భరించలేక కేవలం 4 నెలల్లోనే పుట్టింటికి వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో కొన్నాళ్ల నుంచి ఇంట్లోనే ఉంటూ డిప్రెషన్‌లోకి వెళ్లిన మాధురి తాజాగా ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. నా బిడ్డను ట్రాప్ చేశాడు.. తండ్రి చిన్న రాముడు

అయితే, తాను అల్లారుముద్దుగా పెంచుకున్న కూతుర్ని రాజేష్ ట్రాప్ చేసి బలవంతంగా పెళ్లి చేసుకున్నాడని తండ్రి చిన్న రాముడు సంచలన ఆరోపణలు చేశారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన బిడ్డది ఇంటర్ కాస్ట్ మ్యారేజ్ కాదని.. తానే దగ్గరుండి రిజిస్టర్ మ్యారేజ్ చేయించానని అన్నారు. అబ్బాయి కుటుంబ సభ్యులకు నంద్యాల పోలీసుల సమక్షంలో మ్యారేజ్ చేస్తానని చెప్పినా వద్దన్నారని తెలిపారు. అంతకు ముందు కూడా మరో అమ్మాయిని ఇలానే చేశాడని.. తర్వాత వారి ఊళ్లో ఎంక్వైరీ చేస్తే తెలిసిందని అన్నారు. రాజేష్ విలాసాలకు అలవాటు పడి ఇలా అమ్మాయిని మోసం చేస్తున్నాడని.. తనతో పడని వారి బైక్‌లు, ఇతర వాహనాలను పెట్రోల్ పోసి తగలబెట్టడం అతడి హాబీ అని చిన్న రాముడు చెప్పుకొచ్చారు.

మాధురి చావుకు తన తల్లిదండ్రులే కారణం..

మాధురి ఆత్మహత్యకు పాల్పడటానికి కారణం తన తల్లిదండ్రులేనని భర్త రాజేశ్ ఆరోపించాడు. ఈ మేరకు ఇవాళ అతడు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఓ వీడియోను విడుదల చేశాడు. మాధురి, తాను నాలుగైదేళ్లు ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నామని తెలిపాడు. అయినా, తాము పెళ్లి చేసుకోవడం వాళ్ల తల్లిదండ్రులకు నచ్చలేదని చెప్పుకొచ్చాడు. మాధురికి ప్రెగ్నెన్సీ వచ్చినా.. గర్భనిరోధక మాత్రలు ఇచ్చి ఆమెకు అబార్షన్ అయ్యేలా చేశారని ఆరోపించాడు. కూతురు బీటెక్ ఫెయిల్ అయిందనే కోపం కూడా వాళ్లకు ఉందని పేర్కొన్నాడు. వాళ్ల వేధింపులు తట్టుకోలేక తన భార్య మాధురి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని రాజేశ్ తెలిపాడు.






# నూతన గృహప్రవేశం చేస్తున్న జాటోత్ సుగుణ జమ్మిలాల్ కుమారుడు కోడలు జాటోత్ దివ్య నితీష్ కు శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు

హైదరాబాద్ జిల్లా డిసెంబర్ 1 నివాస్ న్యూస్ హైదరాబాద్ ఉప్పల్ లో నూతన గృహప్రవేశం ఎన్ఎస్ఎల్ బి ఫ్లాట్ నంబర్ 503 ఉప్పల్ స్టేడియం దగ్గరలో నూతన గృహప్రవేశం జరుపుకుంటున్న జాటోత్ సుగుణ జమ్మిలాల్ కుమారుడు కోడలు జాటోత్ దివ్య నితీష్ లా గృహప్రవేశానికి హాజరై వారి దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు ముఖ్య నాయకులు లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జాయింట్ సెక్రెటరీ లావుడియా పల్లవి రాజు నాయక్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ జాటోత్ సమ్మయ్య నాయక్, గవర్నమెంట్ టీచర్ పోరిక సుజాత గులాబ్ సింగ్, ఐటీడీఏ డిపార్ట్మెంట్ వనిత రవినాథ్, ధరణి, ధన్ రాజ్ నాథ్, మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ రిటైర్డ్ కోర్ర భారతి ధరమ్ సింగ్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఎస్ సి బి భారతి చంద్రశేఖర్, ఎఫ్ సి ఐ మేనేజర్ పోరిక ప్రణీత సర్దార్ సింగ్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏడి సుశీల తిరుపతి నాయక్, ఉదయశ్రీ, సుజాత, టీచర్ అనిత రామ్ సింగ్, పోరిక రజిత మంజీ నాయక్, రైల్వే డిపార్ట్మెంట్ లత వెంకటేష్, ఉష, పార్వతి, మొదలైన బంధుమిత్రులు ముఖ్య



నాయకులు నూతన గృహప్రవేశానికి హాజరై జాటోత్ దివ్య నితీష్ లను ఆశీర్వదించి సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్న సీ ఎం రేవంత్ రెడ్డి

## ఏ బి ఎస్ ఎఫ్ సేవాలాల్ విద్యార్థి సేన నాయకులు మంద నరేష్ కునుసోతు మురళి నాయక్ ఆందోళన

హనుమకొండ జిల్లా డిసెంబర్ 1 న్యూస్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలను ఇస్తామని ప్రతిపక్ష హోదాలో రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడంతో తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ యువత వారి తల్లిదండ్రులు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి గద్దెనెక్కడ జరిగింది తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి ఉండి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు రాష్ట్రంలో ఉద్యోగాలు నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగులకు అన్యాయం చేయడానికి నిరసిస్తూ హన్మకొండ నయీమ్ నగర్ లో ఏ బి ఎస్ ఎఫ్ మరియు సేవాలాల్ విద్యార్థి సేన ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేయడంతో హనుమకొండ భారీగా ట్రాఫిక్ మోహరించడంతో హనుమకొండ పోలీసులు అడ్డుకోవడం జరిగింది అనంతరం ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ సేవాలాల్ విద్యార్థి సేన హన్మకొండ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ వీరు మాట్లాడుతూ నిరుద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా మోసం చేయడం జరిగిందని మాట్లాడారు




ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు లేకపోతే మాత్రం జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని విద్యార్థి సంఘ నాయకులు మంద నరేష్ మురళి నాయక్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏ బి ఎస్ ఎఫ్ మరియు సేవాలాల్ విద్యార్థి సేన నాయకులు ఇస్లావత్ మోహన్ నాయక్ కునుసోతు ప్రవీణ్ నాయక్ భరత్ కిరణ్ నవ్య సాయి ప్రవళిక అంజలి తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాన్ని పరిశీలించి నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రి సీతక్క

ములుగు నివాస్ న్యూస్ డిసెంబర్ 1

గోవిందరావుపేట మండలం ప్రాజెక్ట్ నగర్ గ్రామానికి చెందిన కోటే సంతోష్ ఈ రోజు సాయంత్రం మేడారం నుండి బైక్ మీద వస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడి చనిపోగా రాష్ట్ర మంత్రి వర్యులు

సీతక్క వారి మృతదేహాన్ని ములుగు ఏరియా ఆసుపత్రిలో పరిశీలించి వారి కుటుంబాన్ని ఓదార్చారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి... రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

అభివృద్ధి పనుల భూ సేకరణ అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలి
మార్చి 2026 నాటికి రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి
మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై సమీక్షించిన మంత్రి తుమ్మల






నివాస్ న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ -01

అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు సోమవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులపై నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ప్రస్తుతం వర్కింగ్ సీజన్ నడుస్తుందని, పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు మొదటి ప్రాధాన్యతగా, కేబుల్ బ్రిడ్జి నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వరకు రెండవ ప్రాధాన్యతగా పెండింగ్ భూ సేకరణ త్వరగా క్లియర్ చేయాలని మంత్రి తెలిపారు. మున్నేరు నదికి ఇరు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం భూముల బదలాయింపు కోసం అడ్వాన్స్ పోజిషన్ వెంటనే అందించాలని సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులను మంత్రి చరవాణిలో ఆదేశించారు. మార్చి 2026 నాటికి మున్నేరు నది రీటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, ప్రతి నెల ఎంత మేరకు పనులు పూర్తవుతాయో నిర్దిష్ట ప్రణాళిక తయారు చేసి సమర్పించాలని మంత్రి సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలకు, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నూతన టెక్నాలజీతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరగాలని, హైదరాబాద్ దుర్గం చెరువు, కరీంనగర్ మానేరు నదిపై గతంలో కేబుల్ బ్రిడ్జిలు ఉన్నాయని, రాష్ట్రంలో 3వ కేబుల్ బ్రిడ్జి ఖమ్మం నగరంలో నిర్మాణం అవుతుందని, కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి అనుగుణంగా అవసరమైన పవర్ లైన్స్, విద్యుత్ స్తంభాల తరలింపు పనులు 15 రోజులలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు త్రాగునీటి పైప్ లైన్, పవర్ లైన్ తరలింపు పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. కేబుల్ బ్రిడ్జిపై లైటింగ్ అద్భుతంగా ఉండేలా చూడాలని, రాష్ట్రంలో 3 కేబుల్ బ్రిడ్జిలలో మన కేబుల్ బ్రిడ్జి ఆకర్షణీయంగా ఉండేలా చూడాలని, దీనికి సంబంధించి అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్.టి.పి. నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలని, క్షేత్ర స్థాయిలో ప్రజలను ఒప్పించి భూ సేకరణ పూర్తి చేసి సంబంధిత ఏజేన్సీలకు త్వరగా భూమి అప్పగించాలని అన్నారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, విద్యుత్ ఎస్ఇ, తహసీల్దార్ లు రాంప్రసాద్, సైదులు, ఏజెన్సీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ పట్టణంలో పడమటి ఆంజనేయస్వామిని దర్శించుకున్న సీఎం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పట్టణంలో పడమటి ఆంజనేయస్వామి ని సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆహ్వానం మేరకు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయ పండితులు సీఎంకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఆంజనేయస్వామి దర్శనానంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వేద ఆశీర్వచనం ఇచ్చారు. మక్తల్ పట్టణంలో రేపటినుండి వారం రోజులపాటు పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం అవుతున్నాయని మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యమంత్రికి వివరించారు ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి అనిరుద్ రెడ్డి, మెగా రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ముసుగులో కాసుల వేటా?

## మద్యం దుకాణాలు పెంచిన ప్రభుత్వం జేబిపి ఆవేదన




నివాస్ న్యూస్ కొత్తగూడెం

కార్పొరేషన్ ఏర్పాటు తర్వాత అభివృద్ధి జరగాల్సింది పోయి, గ్రామీణ మండలాల్లో మద్యం దుకాణాలు పెరిగాయని జేబిపి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. సుజాతనగర్ మండలంలో ఉన్న రెండు వైన్ షాపులు ఇప్పుడు నాలుగుకు చేరడంతో పాటు, ఒకటి కాలేజీకి అతి సమీపంలో పెట్టడం మండిపడ్డారు.బెల్ట్ షాపులు తొలగిస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు మాట మార్చారని, మద్యం అమ్మకాలలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని కామేష్ ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే మద్యం పాలసీపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మల్లికార్జునరావు, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,వినయ్,గజ్జెల శంకర్,చందు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం ఇప్పిస్తామని రూ.50 లక్షల మోసం!

నరసరావుపేట : పట్టణంలోని పల్నాడు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 94 ఫిర్యాదులు అందాయి. తన కుమార్తెకు ఉద్యోగం ఇపిస్తామని నమ్మించి నాదెండ్ల మండలం తూబాడుకు చెందిన దంపతులు విడదల వారీగా రూ.50 లక్షలు తీసుకుని మోసం చేశారని రొంపిచర్ల మండలం గోగులపాడు గ్రామానికి చెందిన వ్యక్తి ఫిర్యాదు చేశాడు. తన బాగోగులు చూసుకుంటానని నమ్మించిన మనవరాలు కొంతకాలం చూసుకుని తన వద్ద 8 సవర్ల బంగారం తీసుకుని గెంటేసిందని వినుకొండ మండలం కొప్పుకొండ గ్రామానికి చెందిన వృద్ధురాలు ఫిర్యాదు చేశారు.

# కీసరలో భారీ భూకబ్జా మోసం భయానకం - రియల్ ఎస్టేట్ బ్రోకర్ ఖాజా పాషా గ్యాంగ్ అరెస్ట్





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర, డిసెంబర్ 01:

కీసర పోలీస్ పరధిలో పెద్దఎత్తున భూ కబ్జా మోసం బయటపడింది. మహాలక్ష్మీ నగర్, రాంపల్లి ప్రాంతంలోని ప్లాట్‌పై నకిలీ రిజిస్ట్రేషన్‌లు చేసి భూకబ్జాకు పాల్పడిన ప్రధాన నిందితులు పోలీసుల ధీరచర్యతో అరెస్ట్ అయ్యారు. నాంపల్లి రమేశ్ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు విచారణ సాగించి ఈ భారీ స్కామ్‌ను బట్టబయలు చేశారు. దర్యాప్తులో ప్రధాన నిందితుడు మోహమ్మద్ ఖాజా పాషా (రియల్ ఎస్టేట్ బ్రోకర్, మౌలాలి) మరియు అతని అనుచరుడు పోలోజు రామచంద్రయ్యలను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరచారు.

విచారణలో వెలుగులోకి వచ్చిన భయానక అంశాలు:

1990కి ముందు రిజిస్టర్ అయిన, ఆ తర్వాత లావాదేవీలు లేని ప్లాట్‌లను నిందితులు టార్గెట్ చేశారు. నకిలీ పత్రాలు తయారు చేసి, అసలు యజమానుల పేర్లతో నకిలీ వ్యక్తులను సృష్టించి, వారినే యజమానులుగా చూపించారు ఎస్ఆర్ఓ కీసరలో అప్పటి ఎస్ ఆర్ ఓ, డాక్యుమెంట్ రైటర్‌లతో కుమ్మక్కై అక్రమ రిజిస్ట్రేషన్‌లు జరిపారు. నకిలీ డాక్యుమెంట్లతో నిరపరాధ కొనుగోలుదారులకు ప్లాట్‌లు అమ్మి కోట్ల రూపాయలు దోచుకున్నారు. ఇదే నకిలీ పత్రాలను బ్యాంకుల్లో కూడా ఉపయోగించి లోన్ మోసాలు చేసినట్లు బయటపడింది. ఈ కేసుతో పాటు మరికొన్ని ప్లాట్‌లపై కూడా ఇదే తరహా మోసాలు జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. కీలక నిందితులు ఇప్పటికే కోర్టుకు రప్పించబడగా, మిగిలిన వ్యక్తుల కోసం దర్యాప్తు వేగవంతంగా కొనసాగుతోంది.

పోలీసుల హెచ్చరిక – ప్రజలు జాగ్రత్త!

కీసర ఇన్స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు ప్రజలకు ముఖ్య సూచనలు చేశారు:

దీర్ఘకాలం లావాదేవీలు లేని ప్లాట్‌లపై ప్రత్యేకంగా జాగ్రత్తగా ఉండాలి. కొనుగోలు చేసే ముందు ఎస్ ఆర్ ఓ రికార్డులు, పాత డాక్యుమెంట్లు, సర్వే నంబర్లు తప్పనిసరిగా పరిశీలించాలి తక్కువ ధర పేరుతో డీలింగ్ చేసే అనుమానాస్పద బ్రోకర్లను నమ్మరాదు. ఏ అనుమానం వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# పార్లమెంటులో మంచి చర్చలు కొనసాగాలిప్రధాని మోదీ



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 1

ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలని ప్రధాని మోదీ అన్నారు. చట్టసభల్లో సమయానికి చర్చలు తప్పనిసరి అని పేర్కొన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల ప్రారంభం నేపథ్యంలో మీడియాతో మాట్లాడారు. దేశ ప్రగతి కోసం పార్లమెంటులో మంచి చర్చలు కొనసాగాలని ఆకాంక్షించారు. వికసిత్ భారత్ లక్ష్యం సాధించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. దేశాభివృద్ధి కోసం విపక్షాలు కూడా తమతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. పరాజయాన్ని ఒప్పుకొనే మనసు విపక్షానికి లేదని విమర్శించారు.

# నాగారం మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం ఘనంగా నిర్వహణ





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి నాగారం డిసెంబర్ 01: మేడ్చల్ నియోజకవర్గంలోని నాగారం మున్సిపాలిటీ 5వ వార్డ్, శ్రీనివాస్ నగర్ కాలనీలో నిర్మితమైన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం నేడు ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి లబ్ధిదారుల ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు మరిన్ని గృహాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నాగారంలో 'సిద్ధి వినాయక లిక్కర్ మార్ట్' ప్రారంభం







నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం డిసెంబర్ 01 నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో 'సిద్ధి వినాయక లిక్కర్ మార్ట్' సోమవారం రోజు ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ విచ్చేసి రిబ్బన్ కట్ చేసి దుకాణాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైన్స్ యజమాని అయిన జీవన్ రెడ్డికి తోటకూర అజయ్ యాదవ్ అభినందనలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాసరెడ్డి, నాగారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,




మాజీ కౌన్సిలర్ వెంకటరెడ్డి, నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌లో చిన్నారిపై జరిగిన ఘటనపై కలకలం - వెంటనే స్పందించిన బాలల హక్కుల కమిషన్....

నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 01 జీడిమెట్ల పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌లో చిన్నారిపై జరిగిన ఘటనపై కలకలం వెంటనే స్పందించిన బాలల హక్కుల కమిషన్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌లో చిన్నారిపై జరిగిన ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు కారణమైంది. విషయం తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత, చందన వెంటనే స్పందించి ప్రాథమిక విచారణ చేపట్టారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న అధికారులు సంఘటన అనంతరం కమిషన్ సభ్యులు హాస్పిటల్‌కు వెళ్లి చిన్నారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పూర్తిస్థాయి న్యాయం జరుగుతుందంటూ హామీ ఇచ్చారు. ప్రైమరీ స్కూల్ పరిశీలనలో షాకింగ్ అంశాలు తరువాత వారు పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. అక్కడ పలు తీవ్రమైన లోపాలు బయటపడ్డాయి: పాఠశాలలో సీసీ కెమెరాలు లేవు చిన్ని పిల్లలకు అవసరమైన సురక్షిత వాష్‌రూమ్ సదుపాయాలు దాదాపు లేవు చిన్నారులను సంరక్షించడానికి కావాల్సిన సిబ్బంది సరిపడా లేకపోవడం ఉన్న ఆయమ్మల పర్యవేక్షణ కూడా సరిగా లేకపోవడం ప్రైమరీ స్థాయి పిల్లలకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే ఏ భద్రతా వ్యవస్థలు లేకపోవడం ఈ పరిస్థితులను గమనించిన సరిత, చందన గారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ హెచ్ ఓ తో చర్చ యాజమాన్యం, ఆయమ్మపై కఠిన చర్యలు తరువాత కమిషన్ సభ్యులు జీడిమెట్ల ఎస్ హెచ్ ఓ తో సమావేశమై ఘటనపై చర్చించారు. ఘటనకు కారణమైన ఆయమ్మపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, చిన్నారులను రక్షించడంలో విఫలమైందని గుర్తించి, వారిపై కూడా కఠిన చర్యలు తప్పదని స్పష్టం చేశారు. సరిత గారు హెచ్చరిస్తూ "ప్రైవేట్ ప్రైమరీ స్కూల్స్ చిన్న పిల్లల భద్రతపై నిర్లక్ష్యం చూపడం పరిపాటిగా మారింది. కానీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు. పిల్లల భద్రత మా మొదటి ప్రాధాన్యం" అని అన్నారు. అధికారుల హాజరు సమగ్ర విచారణ మొదలు ఈ పరిశీలనలో డి ఈ ఓ, డి సి పి యు, సి డబ్ల్యూ సి సభ్యులు,



ఎం ఈ ఓ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. స్కూల్ నిర్వహణ, సిబ్బంది బాధ్యతలు, భద్రతా ప్రమాణాలు, చిన్నారుల రక్షణ చర్యలపై వివరాలు సేకరించారు. స్థానికులు, తల్లిదండ్రులు కమిషన్ వేగవంతమైన స్పందనను అభినందిస్తూ, ఇలాంటి ఘటనలు తిరగరాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో నూతన విత్తన చట్టం ముసాయిదా బిల్ పైన ఈ రోజు వివిధ లబ్ధిదారులు మరియు ప్రయోజనకారులతో చర్చలు చెప్పడము జరిగింది....





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 01 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో నూతన విత్తన చట్టం ముసాయిదా బిల్ పైన ఈ రోజు వివిధ లబ్ధిదారులు మరియు ప్రయోజనకారులతో చర్చలు చెప్పడము జరిగింది. ఇట్టి కార్యక్రమము లో మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ విజేందర్ రెడ్డి , మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ నర్సిములు యాదవ్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వెంకట్రామ్ రెడ్డి మరియు వ్యవసాయ అధిఅక్రూలు, రైతులు, విత్తన కంపెనీ ప్రతినిధులు మరియు డీలర్లు పాల్గొనడము జరిగింది . ఇట్టి కార్యక్రమము లో నూతన విత్తన చటం ముసాయిదా పైన చర్చించడము జరిగింది. తదుపరి అందరి సూచనలు అభిప్రాయాలూ సేకరించడము జరిగింది . జిల్లా




అదనపు కలెక్టర్ శ్రీ విజేందర్ రెడ్డి ఇట్టి సమావేశానికి అధ్యక్షతన వహించి నూతన చటము లో రైతుల హక్కులు కాపాడవాల్సింది గ కోరినారు...

# ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి.

## నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో శిక్షణ అందించేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలి



**నివాస్ న్యూస్ పాల్వంచ**

ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి సోమవారం పాల్వంచ మండలంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు,వసతి గృహ గదులు,వంటశాల పరిశుభ్రత, త్రాగునీటి సౌకర్యాలు, విద్యార్థులకు అందిస్తున్న మెనూ అమలు వంటి అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న ఇన్సెంటివ్‌లు,కాస్మోటిక్స్ యూనిఫార్ములు మరియు ఇతర సౌకర్యాలపై విద్యార్థుల నుంచే నేరుగా వివరాలు తెలుసుకున్నారు. భోజనం మెనూ ప్రకారం అందుతున్నదా? గుడ్లు,పండ్లు, చికెన్ సమయానికి ఇస్తున్నారా? అన్నం,కూర నాణ్యత ఎలా ఉంది? వంటి ప్రశ్నలు అడిగి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమకు అన్ని సౌకర్యాలు సమయానికి, సమృద్ధిగా అందుతున్నాయని అధికారులకు తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో కూడా శిక్షణ అందించేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని అదనపు డైరెక్టర్ సూచించారు. పాఠశాల మొత్తం నిర్వహణ, విద్యార్థుల వసతి సౌకర్యాలపై సర్వేశ్వర్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్‌తో పాటు దమ్మపేట ఏటిడిఓ ఎస్.చంద్రమోహన్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.భద్రు, డిప్యూటీ వార్డెన్ బి.సదర్ లాల్,పిడి గోపాల్‌రావు, సూపర్వైజర్, స్టడీ డ్యూటీ ఉపాధ్యాయులు వి.బాలరాం, పి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో - ఘనముగా ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ 35-వ వార్షికోత్సవ,వేడుకలు






**నివాస్ ప్రతినిధి మెహర్ బాబా విజయవాడ న్యూస్:డిసెంబర్.2**

ఆదివారం విజయవాడ సయ్యద్ అప్పలస్వామి కాలేజీ గ్రౌండ్ వేదికపై జరిగిన ఘంటసాల కల్చర ల్ అసోసియేషన్ 35.వ సంవత్సర వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా నాగూర్ బాబు మూవీ మేకర్స్ ఆర్కే ఎంటర్ ట్రైనర్స్ అమరావతి వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వార్షిక ఉత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ నటుడు సుమన్ ముందుగా జ్యోతి ప్రజల వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు పేరిట ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ స్థాపించి గత 35.సంవత్సరాలుగా సాంస్కృతిగా ఇంకా సామాజిక సేవా కార్యక్రమాలు అందించటం అభినందనీయమని సుమన్ కొనియాడారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా కల్చర ల్ ప్రోగ్రాం అవార్డు ఫంక్షన్ క్లాసికల్ వెస్ట్రన్ డాన్స్,మ్యాజిక్ షో,టాకింగ్ డాల్,స్పెషల్ ఎఫెక్ట్ ఫైర్ డాన్సాన్స్,ప్రోగ్రాములు నిర్వహించారు. అనంతరం మేఘ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొందరు ఆర్టిస్టులకు పుష్కర అవార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో. ఘంటసాల కల్చరల్ ఫౌండర్–అండ్–ప్రెసిడెంట్ హుస్సేన్,సెక్రెటరీ రోహిణి కాంత్ (చిన్ని )శారద కళా సమితి అధ్యక్షులు డోకిపర్తి శంకర్రావు, తమ్మిన.సోనియా,ప్రముఖులు ఎన్ఎస్.నాయుడు,ఎస్ కే.నజీర్, టి.రాజు పాల్గొన్నారు.

# నిజమైన కుక్కలు పార్లమెంటులో కూర్చున్నాయి : కాంగ్రెస్ ఎంపి

న్యూఢిల్లీ : కాంగ్రెస్ ఎంపి రేణుకా చౌదరి ఓ పెంపుడు కుక్కను పార్లమెంటుకు తెచ్చారు. దీనిపై ఎన్‌డిఎకు చెందిన ఎంపీలు రేణుకా చౌదరిని తీవ్రంగా విమర్శించారు. ఎంపీలకు ఇచ్చిన ప్రత్యేక హక్కుల్ని ఆమె దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఈ విషయంపై రేణుకా చౌదరి స్పందించారు. నిజమైన కుక్కలు పార్లమెంటు కూర్చున్నాయి. అవి రోజూ ప్రజల్ని కరుస్తున్నాయని కౌంటర్ ఇచ్చారు. పెంపుడు కుక్క కారులోనే ఉంది. రేణుకాచౌదరి కారు దిగగానే ఆ పెంపుడు కుక్కను భద్రతా సిబ్బంది ఇంటికి పంపారు. ఈ విషయంపై ప్రతిపక్ష ఎంపీలు చేసిన విమర్శలపై ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'కుక్కను తీసుకురాకూడదని ఏమైనా చట్టం ఉందా? నేను కారులో వెళుతున్నప్పుడు ఒక స్కూటర్ కారును ఢకొట్టింది. ఈ చిన్న కుక్కపిల్ల రోడ్డుపై తిరుగుతోంది. అది చక్రానికి గుద్దుకుంటుందని నేను అనుకున్నాను. అందుకే దాన్ని తీసుకుని కారులో వేసి.. పార్లమెంటును తెచ్చాను. ఆ తర్వాత దాన్ని వెనక్కి పంపించాను. కారు వెళ్లిపోయింది.

# ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ 35-వ వార్షికోత్సవం - సందర్భంగా - పురస్కర అవార్డు గ్రహీతులలో

## ఆంధ్ర శకుంతల-లేడీ కామెడీ స్టార్- ఆర్టిస్ట్ బ్రమరాంబ - పురస్కార అవార్డు గ్రహీత !




నివాస్ న్యూస్ ప్రతినిధి మెహర్ బాబా విజయవాడ న్యూస్:డిసెంబర్.2

ఆదివారం విజయవాడ సయ్యద్ అప్పలస్వామి కాలేజీ గ్రౌండ్ వేదికపై జరిగిన ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ 35.వ సంవత్సర వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా నాగూర్ బాబు మూవీ మేకర్స్ ఆర్కే ఎంటర్ ట్రైనర్స్ అమరావతి వారి ఆధ్వర్యంలో, కల్చర్ ప్రోగ్రాం అవార్డు ఫంక్షన్ క్లాసికల్ వెస్ట్రన్ డాన్స్,మ్యాజిక్ షో,టాకింగ్ డాల్,స్పెషల్ ఎఫెక్ట్ ఫైర్ డాన్సాన్స్,ప్రోగ్రాములు నిర్వహించారు. ఈ కార్యక్రమం అవార్డు గ్రహీతలలో ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ ఫౌండర్ – హుస్సేన్, చిన్ని,మరియు ఎన్ఎస్ నాయుడు దంపతుల చే – మిలీనియం స్టార్ అవార్డు పురస్కార గ్రహీతగా కొన్ని సినిమాల్లో నటించిన ఆంధ్ర శకుంతల లేడీ కామెడీ స్టార్. కే.భ్రమరాంబ ఎన్నికై అవార్డును అందుకున్నారు.

# ఎన్నికల విధుల్లో గర్భిణి ఉపాధ్యాయులకు,వ్యాధిగ్రస్తులైన ఉద్యోగులకు మినహాయింపు ఇవ్వాలి :పి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు పూనెం నర్సయ్య




**నివాస్ న్యూస్ పాల్వంచ**

దివ్యాంగులకు,గర్భిణి స్త్రీలకు,, వైద్య కారణాలున్న ఉద్యోగులకు ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని భద్రాద్రి జిల్లా డీపీఓకు ప్రాతినిధ్యం చేస్తూ.. వినతి పత్రాన్ని అందజెసిన పి.ఆర్.టి.యు జిల్లా కమిటి. ఈ సందర్భంగా పి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు పూనెం నరసయ్య మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యలు ఉన్న ఉద్యోగులను విధుల్లో పాల్గొనడం కష్టసాధ్యమని, అలాగే వీరికి ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని డీపీఓను అభ్యర్థించామని అన్నారు. డిపి ఆర్ ఓ సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి ప్రభాకర్ రావు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్, జిల్లా కార్యదర్శి ఎన్. రమేష్,రాష్ట్ర కార్యదర్శి పూనం శ్రీనివాస్,పిఆర్ ఏ ఎస్.ఈ.టి.రాష్ట్ర అధ్యక్షులు జంగం సుమన్, సుజాత్‌నగర్ మండలం ప్రధాన కార్యదర్శి శ్రీరాములు,కొత్తగూడెం మండల అధ్యక్షులు కె.భాస్కర్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు లక్ పతి,ఇల్లందు మండల అధ్యక్షుడు రమేష్,, భద్రాచలం సంఘం బాధ్యులు రామక్రిష్ణ మరియు వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 7న ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా మహాసభ

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పల్నాడు జిల్లా : విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాడుతున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 4వ జిల్లా మహాసభ ఈనెల 7న నరసరావుపేటలో నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కన్వీనర్ కె.సాయికుమార్ తెలిపారు. ఈ మేరకు కరపత్రాన్ని నరసరావుపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. దేశం కోసం ఎటువంటి త్యాగానికైనా వెనుకాడని ఎందరో నాయకులను ఎస్ఎఫ్ఐ అందించిందని గుర్తు చేశారు. సాయికుమార్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యా రంగంపై ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడడంతో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాస్థలు ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నాయని, పదో తరగతి పరీక్షల ఫీజు రూ.125 కాగా రూ.500 నుండి రూ.వెయ్యి వరకూ యామాన్యాలు తీసుకుంటున్నాయని చెప్పారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తూ పేదలకు చదువును దూరం చేస్తున్నాయన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగం పరిరక్షణతోపాటు సమస్యల పరిష్కారం కోసం పోరాట కార్యాచరణ కోసం జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారు.




# భక్తి పరవశంలో వైభవంగా 18వ మహా పడిపూజ














సంగారెడ్డి,డిసెంబర్ 01, నివాస్ న్యూస్... పట్టణంలోని 12వ వార్డు, బృందావన్ కాలనీ ఆదివారం నాడు భక్తిరసంతో నిండిపోయింది. సాహితీ హాస్పిటల్ అధినేత రాము సాహితీ గురుస్వామి, శబరి కొండకు మూడు సార్లు పాదయాత్ర పూర్తి చేసిన పవిత్ర సందర్భంగా, తన స్వగృహంలో 18వ మహా పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజా స్థలం నిండా భజనల నాదం, హారతుల వెలుగు, దర్శనార్థం తరలి వచ్చిన భక్తజనాల సందడి మొత్తం పరిసరాలను ఒక ఆధ్యాత్మిక క్షేత్రంలా మార్చాయి. 'స్వామియే శరణం అయ్యప్ప' నినాదాలతో పూజా మండపం మారుమ్రోగుతూ భక్తి పరవశాన్ని మరింత పెంచింది. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు, టీజీఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "భక్తి పరంపరలో పాదయాత్ర అనేది అత్యున్నత సాధన. ఆ సాధనకు ప్రతిఫలంగా నిర్వహించే మహా పడిపూజ భక్తుడి సంకల్పబలానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. రాము సాహితీ మీద అయ్యప్ప స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోగంగాధర్ శర్మ విద్యాపీఠం డా. మహేశ్వర సిద్ధాంతి, గంగాధర్ శర్మ, పలువురు గురుస్వాములు పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా జరిగిన అర్చనలు, ప్రత్యేక అయ్యప్ప పాటలు, నైవేద్యాలు మొత్తం పూజను మరింత వైభవోపేతంగా నిలిపాయి. ఈ కార్యక్రమంలో గురు స్వాములు కన్న స్వాములు  పెద్ద ఎత్తున భక్తులు తదితరులు  పాల్గొన్నారు




# వీపు విమానం మోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## మేడారం అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే

**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 1**

మేడారం అభివృద్ధి పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, అధికారుల ను ఆదేశించారు. ఏమాత్రం పొరపాట్లు దొర్లిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అధికారులు, ఇంజినీర్లు క్షేత్ర స్థాయిలో ఉండి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించా లని, ఆయన అధికారులకు సూచించారు..

మేడారం అభివృద్ధి పనులపై తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాతి పనులతో పాటు రహదారులు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, గద్దెల చుట్టూ భక్తుల రాకపోకలకు సంబంధించిన మార్గాలు, భక్తులు వేచి చూసే ప్రదేశాలు ఇలా ప్రతి ఒక్క అంశంపైనా ముఖ్యమంత్రి అధికారులకు సూచనలు చేశారు.

పనులు సాగుతున్న తీరుపై ప్రదర్శించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను పరిశీలించిన ముఖ్యమంత్రి పలు ప్రాంతాల్లో తీసుకోవా ల్సిన జాగ్రత్తలను సూచించారు.ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ, దేవాదాయ శాఖ, అటవీ శాఖ, స్థపతి శివనాగిరెడ్డి సమన్వయం తో సాగాలని సీఎం సూచించారు. అభివృద్ధి పనుల్లో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలకు పెద్ద పీట వేయాలని సీఎం తెలిపారు.

నిర్దేశిత సమయంలోనే అభివృద్ధి పనులు పూర్తి కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావే శంలో రాష్ట్ర



దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, తో పాటు....

ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి కే.ఎస్.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆర్ అండ్ బీ ఈఎన్సీ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో సీనియర్ ఐఏఎస్ కూతురు ఆత్మహత్య?



**అమరావతి నివాస్ న్యూస్ డిసెంబర్ 01**

ఏపీ లో  తీవ్ర విషాదం చోటుచేసుకుంది.ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి చిన్న రాముడు,కుమార్తె ఆత్మహత్యకు పాల్పడింది. కొన్ని నెలల క్రితం కర్నూలు జిల్లాకు చెందిన రాజేష్‌ను మాధురి,కులాంతర వివాహం చేసుకుంది. ఈ క్రమంలోనే అత్తింటి వారి వేధింపులు భరించలేక కేవలం 4 నెలల్లోనే పుట్టింటికి వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో కొన్నాళ్ల నుంచి ఇంట్లోనే ఉంటూ డిప్రెషన్‌లోకి వెళ్లిన మా ధురి తాజాగా ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది... అయితే, తాను అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతుర్ని రాజేష్,ట్రాప్ చేసి బలవంతంగా పెళ్లి చేసుకున్నాడని తండ్రి చిన్న రాముడు సంచలన ఆరోపణలు చేశారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన బిడ్డది ఇంటర్ కాస్ట్ మ్యారేజ్ కాదని.. తానే దగ్గరుండి రిజిస్టర్ మ్యారేజ్ చేయించానని అన్నారు.  అబ్బాయి కుటుంబ సభ్యులకు నంద్యాల పోలీసుల సమక్షంలో మ్యారేజ్ చేస్తానని చెప్పినా వద్దన్నారని తెలిపారు. అంతకు ముందు కూడా మరో అమ్మాయిని ఇలానే చేశాడని..

తర్వాత వారి ఊళ్లో ఎంక్వైరీ చేస్తే తెలిసిందని అన్నారు. రాజేష్ విలాసాలకు అలవాటు పడి ఇలా అమ్మాయిని మోసం చేస్తున్నాడని.. తనతో పడని వారి బైక్‌లు, ఇతర వాహనాలను పెట్రోల్ పోసి తగలబెట్టడం అతడి హాబీ అని మృతురాలి తండ్రి  ఆరోపించాడు.

# నేడు రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం.



**ఏలూరు జిల్లా నివాస్ న్యూస్ డిసెంబరు ఒకటి**

ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం గోపీనాథపట్నంలో పెన్షన్ల పంపిణీలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు. పింఛను లబ్ధిదారులతో మాట్లాడనున్న సీఎం చంద్రబాబు.. నల్లమాడు ప్రజావేదికలో ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్న సీఎం చంద్రబాబు.

# ఢిల్లీ రాజ్యసభ ఛైర్మన్‌గా తొలిసారి సభా కార్యకలాపాలు ప్రారంభించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్.

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 1 ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చారు.. గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ పలు రాష్ట్రాల్లో సేవలు అందించారు. సీపీ రాధాకృష్ణన్‌ను పార్టీ కార్యకర్తగా ఉన్నప్పటి నుంచి చూస్తున్నా.. సీపీ రాధాకృష్ణన్ వ్యక్తిత్వం, సహనం మనందరికీ ఆదర్శం. కోయంబత్తూర్ బాంబు పేలుళ్ల ఘటనలో రాధాకృష్ణన్ త్రుటిలో బయటపడ్డారు. ఎమర్జెన్సీ



సమయంలో ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటం చేశారు. కొత్త ఆలోచనలు, నిర్ణయాలు తీసుకోవడంలో రాధాకృష్ణన్ ముందుంటారు ప్రధాని నరేంద్ర మోదీ